# The First Meeting of the India-Central Asia Summit

January 19, 2022

# భారత్-మధ్య ఆసియా శిఖరాగ్ర సదస్సుకు సంబంధించి మొదటి సమావేశం

జనవరి 19, 2022

భారత్-మధ్య ఆసియా శిఖరాగ్ర సదస్సుకు సంబంధించిన మొదటి సమావేశాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్వహించనున్నారు. 2022 జనవరి 27న వర్చువల్‌గా జరగనున్న ఈ సమావేశంలో కజకిస్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్థాన్, తుర్కుమెనిస్థాన్ మరియు ఉజ్బెకిస్థాన్‌ల అధ్యక్షులు పాల్గొంటారు. నాయకుల స్థాయిలో భారత్ మరియు మధ్య ఆసియా దేశాల మధ్య ఈ విధమైన మొట్టమొదటి సమావేశం ఇది.

భారత్ యొక్క "విస్తరించిన పొరుగు దేశాల" పాలసీలో భాగంగా ఉన్న మధ్య ఆసియా దేశాలతో భారత్‌కు పెరుగుతున్న సాన్నిహిత్యాన్ని ఈ మొదటి భారత్-మధ్య ఆసియా శిఖరాగ్ర సదస్సు ప్రతిబింబిస్తోంది. 2015లో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అన్ని మధ్య ఆసియా దేశాల్లో చరిత్రాత్మక పర్యటన జరిపారు. తదనంతరం, ద్వైపాక్షిక మరియు బహుళపక్ష వేదికల్లో ఉన్నత స్థాయి సంప్రదింపులు జరిగాయి.

విదేశాంగ మంత్రుల స్థాయిలో భారత్-మధ్య ఆసియా చర్చలను ప్రారంభించడం, 2021 డిసెంబర్ 18-20 తేదీల్లో దీనికి సంబంధించి 3వ సమావేశం న్యూఢిల్లీలో జరగడం అనేది, భారత్-మధ్య ఆసియా సంబంధాలకు మరింత ఉత్తేజాన్ని అందించింది. 2021 నవంబర్ 10న న్యూఢిల్లీలో జరిగిన ఆఫ్ఘనిస్థాన్‌పై ప్రాంతీయ భద్రతా చర్చల్లో మధ్య ఆసియా దేశాల జాతీయ భద్రతా మండళ్ల సెక్రటరీలు పాల్గొనడం అనేది, ఆఫ్ఘనిస్థాన్‌పై ఉమ్మడి ప్రాంతీయ విధానాన్ని తెలియజెప్పింది.

మొదటి భారత్-మధ్య ఆసియా శిఖరాగ్ర సదస్సు సందర్భంగా, భారత్-మధ్య ఆసియా దేశాల సంబంధాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి నాయకులు చర్చిస్తారని భావిస్తున్నారు. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ఆసక్తి కలిగిన అంశాలపై, ప్రధానంగా

తలెత్తుతున్న ప్రాంతీయ భద్రతా పరిస్థితిపై వారు తమ అభిప్రాయాలను పంచుకోవచ్చని కూడా భావిస్తున్నారు.

సమగ్రమైన మరియు శాశ్వతమైన భారత్-మధ్య ఆసియా భాగస్వామ్యానికి భారత్ మరియు మధ్య ఆసియా దేశాల నాయకులు ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ శిఖరాగ్ర సదస్సు ప్రతీక.

**న్యూఢిల్లీ**
**జనవరి 19, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.